6

# "మనం జయించాం, దేవునికి స్తోత్రం!"

ప్రతి క్రొత్త నిబంధన రచనకు దాని ప్రత్యేకమైన అవలోకనము ఉంటుంది. అపొస్తలుల చర్య చురుకైన క్రైస్తవ్యాన్ని చిత్రిస్తుంది. ఫిలిప్పీయులకు ఆనందించు క్రైస్తవ్యాన్ని తెలుపుతుంది. యాకోబు ఆచరణలోని క్రైస్తవ్యాన్ని తెలుపుతుంది. ప్రకటన గ్రంథం యొక్క చర్చనీయాంశం విజయవంతమైన క్రైస్తవ్యం!

*Nikao* "విజయము" అనే పదానికి గ్రీకు క్రియా రూపం, ప్రకటన 22 అధ్యాయాలలో 17 సార్లు కన్పిస్తుంది. *Nikao* అనేది సాధారణంగా "జయించుట," "గెలుచుట," లేక "విజయవంతమగుట" అని తర్జుమా చేయబడుతుంది. 5వ అధ్యాయంలో క్రీస్తు ప్రభువు "జయము పొందినట్లు" వర్ణించబడ్డారు (5 వ.). The Contemporary English Version "has won the victory" అని అన్నది. "జయించుచు, జయించుటకు బయలువెళ్లెను" అని 6:2లో మనం చదువుతాం; అంటే, "ఆయన అంతకుముందే విజయాలు సాధించారు, యింకను ఎక్కువ గెలుపొందడానికి ఆయన వెళ్లాడు" (CEV) 12వ అధ్యాయంలో "గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు ... క్రైస్తవులు జయించినట్టు మనకు తెలియజేయబడింది" (11 వ.). "మన ప్రజలు సాతానును ఓడించిరి" అని CEV అన్నది. 15వ అధ్యాయంలో, దేవుని సముఖంలో సంఘము జయశాలిగా నిలిచియున్నట్టు చిత్రించబడింది: "ఆ క్రూరమృగమునకు ... లోబడక వాటిని జయించినవారు ... నిలిచియుండుట చూచితిని" (2 వ.) ప్రకటన యొక్క సందేశం "మేము గెలిచాము! దేవునికి స్తోత్రము, మేము గెలిచాము!" అని ఒకరన్నారు!

మన చివరి పూర్వగాథ పాఠంలో, విజయ సందేశాన్ని మనం చర్చించగోరతాం. దానిని ప్రకటన గ్రంథం ఎలా వికసింపజేస్తుందో చర్చిస్తాం.

## చర్చించబడిన సందేశం

### మూడు భాగాల సందేశం

ప్రకటన గ్రంథం యొక్క విజయ సందేశానికి మూడు భాగాలున్నాయి:

(1) మంచి, చెడుకు మధ్య సంఘర్షణ (పేజీ 76చూడు ),

(2) మంచి ఓడిపోయినట్టు కన్పించడం[1] (పేజీ 77చూడు ), మరియు

(3) మంచికి అంతిమ విజయం (పేజీ 78చూడు ).

ఈ మూడు విధాల సందేశానికి ఒక ఉదాహరణ, 11వ అధ్యాయంలోని యిద్దరు సాక్షుల కథనం. మొదట, యిద్దరు సాక్షులు దేవుని సందేశాన్ని ప్రకటిస్తుండగా, మంచి చెడ్డలకు మధ్య సంఘర్షణ చూస్తాం (11:3–6).

అగాధములోనుండి వచ్చిన క్రూర మృగము ఆ యిద్దరు సాక్షులతో, యుద్ధము చేసినప్పుడు, మంచి ఓడింపబడినట్టు కన్పించింది:

> … అగాధములోనుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధముచేసి జయించి వారిని చంపును. వారి శవములు … సంత వీధిలో పడియుండును; … మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడువారికిని జనములకును సంబంధించిన వారు మూడు దినములన్నర వారి శవములను చూచుచు వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు. ఈ యిద్దరు ప్రవక్తలు భూనివాసులను బాధించినందున భూనివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్సహించుచు … (11:7–10).

చివరిగా, మంచి యొక్క అంతిమ విజయాన్ని చూస్తాం:

> అయితే ఆ మూడు దినములన్నరయైన పిమ్మట దేవునియొద్దనుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను గనుక వారు పాదములు ఊని నిలిచిరి; వారిని చూచిన వారికి మిగుల భయము కలిగెను. అప్పుడు–ఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని, మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి; వారు పోవుచుండగా వారి శత్రువులు వారిని చూచిరి. ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగినందున … ఏడువేలమంది చచ్చిరి … (11:11–13).

ఈ మూడు భాగముల సందేశంలోని ప్రాముఖ్యత మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ఎక్కువగా నొక్కి చెప్పనొల్లపడదు. రోముయొక్క అత్యధికమైన బలము వారికి వ్యతిరేకంగా వ్యూహములు బారులు తీరి ఉన్నాయి "దినమంతా" క్రైస్తవులు "చంపబడుతునే ఉన్నారు," "వధింపబడుటకు సిద్ధమైన గొర్రెలవలె వారు భావించబడుతున్నారు" (రోమా 8:36). అవమానకరమైన ఓటమి తప్పని సరియైనట్టు కన్పిస్తుంది. పరిస్థితి ఎంత *భయంకరంగా* కన్పించినా, దేవుని వశంలో సమస్తమున్నదనే సందేశాన్ని వినవలసిన దైన్యమైన అవసరతలో దేవుని ప్రజలు ఉన్నారు. వారు నమ్మకముగా నిలిచియున్నట్టయితే, చివరకు వారు జయించే పక్షంలోనే ఉండిపోతారు!

ఆ సందేశం నేటికిని అవసరమైయుంటుంది. ఇటీవల, తూర్పు ఐరోపాదేశంలో మత స్వాతంత్ర్యం పరిమితి చేయబడింది. పరిస్థితుల మార్పుతో క్రైస్తవులు పోరాడుతున్నారు. వారు ఎదురు తిరిగారు, "దీన్నిగూర్చి మేము దేవునికి పట్టుదలతో ప్రార్థించాం. అది ఎలా తటస్థించింది?" ఈ జీవిత కాలంలో వారు గ్రహించవలసి యుంటుంది, కొన్నిసార్లు దుష్టశక్తులే జయించినట్టు కన్పిస్తాయి – అయితే చివరికి, మంచి సంబంధమైన శక్తులే జయమొందుతాయి.

మత సంబంధమైన స్వాతంత్ర్యం అనుభవించే దేశాలలో కూడ ప్రకటన గ్రంథం యొక్క సందేశం అవరసమైయుంది. నైతిక ప్రమాణాలు క్షీణించగా, బలత్కారము

అధికమౌతుంది, మన సమాజపు పునాదులు క్షీణదశకు చేరుకుని, అందులో ముంచివేయబడినట్టు మనం ఫీలౌతూ ఉంటాం. నిరాశకు వ్యతిరేకంగా మనలను మనం భద్రంచేసికొనక పోయినట్లయితే, వదులుకొని లోబడిపోదామనే మనస్సు కలుగుతుంది. దుష్టత్వము జయిస్తుంది కాని, అది అల్పకాలమే ఉంటుంది! చివరకు మంచే జయిస్తుంది!

మర్మాలను చదవడంలో అసాధారణమైన విధానం ఉన్న మనిషిని నేనెరుగుదును: మర్మం ఎలా పరిష్కరింపబడిందో కనుగొనడానికి అతడు గ్రంథం యొక్క చివర చదువుతాడు. మనలో అనేకులం పుస్తకం ఎలా ముగిసిందో తెలుసుకోడానికి యిష్టపడం. "అదెలా మారుతుందో నాకు చెప్పవద్దు," యింతకుముందే గ్రంథం చదివినవారిని కనుక్కొంటాం. దీనికి భిన్నంగా, మంచి చెడ్డల మధ్య సంఘర్షణకు సంబంధించి, "అదెలా తిరుగబోతుందో" మేము తెలిసికోగోరడం లేదు – ఆ విధంగా దేవుడు లేఖనాల్లో చివరి రచనను ఉంచాడు. చిరునవ్వుతో నేను ఎరిగిన ఒక మనుష్యుడు ఏమంటున్నాడంటే, "బైబిలు వెనుక నేను చూచాను, ఊహించు ఏమిటో? మనం జయిస్తాం!"

## ప్రత్యావర్తక సందేశం

ప్రకటనలోని విజయ సందేశాన్ని పోగొట్టుకొనకుండునట్లు, పరిశుద్ధాత్మ మరల కనీసం ఏడుసార్లు కన్పిస్తుంది.

గత దినాల్లో, చారిత్రక కాలక్రమంలో ప్రకటన గ్రంథం యొక్క దృశ్యాలను వ్యాఖ్యానించ కొందరు పూనుకొన్నారు. కాల క్రమాన్ని అనుసరించని లేఖన భాగాలు వస్తున్నప్పుడెల్లా ఈ ప్రజలు తంటాలు పడుతుంటారు. ఉదాహరణకు, 12వ అధ్యాయంలో "సూర్యుని ధరించుకొనిన స్త్రీ" (1 వ.) "సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న యొక మగ శిశువును" కనగా (5 వ.) అనేది కీర్తనలు 2నుండి, మెస్సీయకు చెందిన కీర్తన, క్రొత్త నిబంధన లేఖకులచే తరచుగా ప్రభువైన యేసుకు వర్తింపచేయబడింది (అపొ. 13:33; హెబ్రీ. 1:5; 5:5). 12:5 లేఖన భాగం యేసు జననానికి విదితమైన సూచనయైయుంది; కాని ప్రకటన క్రమానికి చెందినదైతే, గ్రంథం సగంతరాన యేసు జన్మను గూర్చి మనం ఎందుకు చదువుతాం?

పైగా, కాలాన్ని బట్టి గ్రంథం తరచుగా వెనుక ముందు గంతులు వేసినట్టు ఉంటుంది. ఉదాహరణ ఏమంటే, అది దుష్టపురమైన బబులోనుతో డీల్ చేస్తూ ఉంటుంది. 14వ అధ్యాయంలో గతంలో బబులోను పతనం జరిగినట్టు ప్రకటించింది, అయితే వాస్తవంగా బబులోను 18వ అధ్యాయంవరకు పరిచయం కాలేదు. చెప్పదల్చుకొన్న గ్రంథపు ఉదాహరణే మంటే, చరిత్రయొక్క తీర్మానాలను మాటిమాటికి చిత్రిస్తుంది. R. C. H. Lenski యిలా అన్నాడు: "ఏడు వేరైన స్థలాల్లో, ప్రకటన లోకాంతానికి చేరుకుంటుంది: 6:12–17; 7:9–17; 11:18; 14:4–20; 16:17–21; 19:11–21; 20:7–15."[2]

వెనుకకు ముందుకు అక్కడక్కడ ప్రకటన విధానాన్ని ఎలా వివరించగలం? "అదే కాలాన్ని అదే సంభవాలను (వేరైన కోణాల్లో) దాని వేరైన భాగాల్లో గ్రంథం చూస్తుంది" అనేది అతి శ్రేష్ఠమైన వివరణయై ఉంటుంది.[3] ప్రకటనలో ఏడు భాగాలున్నాయని, ఆ భాగాలు సమాంతరాలుగా నడుస్తాయని, మరియు వాటిలో ప్రతి ఒక్కటి (క్రైస్తవ) పూర్తి యుగాన్ని,

"క్రీస్తు యొక్క మొదటి రాకడనుండి రెండవ రాకడవరకు ఉన్న కాలమంతటిని కొలవేస్తుందని" William Hendriksen అన్నాడు.[4]

కొండలు లోయలు వరుసగానుండి మార్గం చివరిలో (బహు ఘనమైనది) అన్నిటిని మించిన ఎత్తైన పర్వతం కలిగియున్నట్టు ప్రకటన భావింపబడవచ్చు. గ్రంథం గుండా మనం పయనిస్తుండగా, ఎక్కువ సమయం మనం లోయల్లోనే ఉండి కష్టములతోను వ్యతిరేకతతోను సతమతమౌతూ ఉంటాం. ఏదియెలాగున్నా, అప్పుడప్పుడు, కొండ శిఖరాన నిలిచే అవకాశం యివ్వబడతాం, మనకు కలుగబోయే మహిమను గూర్చిన క్షణదర్శనం యివ్వబడతాం. ముందుకు సాగునట్లు ఆ విధంగా మనం ప్రోత్సహింపబడతాం.



*ప్రతి భాగం*లోను మనకు అదే సందేశముంటుంది: (1) మంచి చెడుగుల మధ్య సంఘర్షణ, (2) మంచి ఓడిపోతున్నట్టు కన్పిస్తుంది, (3) చిట్టచివర మంచి జయిస్తుంది.

## ఏకమైన సందేశం

పలు భాగాలతో ప్రకటన గ్రంథం కూడినదైయున్నా, అవి ఒంటరిగానున్న యూనిట్సుగా తలంచకూడదు. తొలిచూపులో, ఒకదానికి ఒకటి సంబంధంలేని వరుసలుగా ప్రకటన కన్పిస్తుంది; కాని పఠనమును నీవు కొనసాగిస్తుండగా, గ్రంథ సందేశానికి ఆశ్చర్యమైన ఏకత్వమును, పొందికయు ఉన్నట్టు నీవు కనుగొంటావు.

గ్రంథం ముందుకు సాగుతుండగా, ఈ ఏకత్వాన్ని సాధించే ఒక మార్గం చర్చనీయాంశాలచేతనే. ఉదాహరణకు దీన్ని ఆలోచించు, *బలిపీఠము క్రింద* ఉన్న (హతసాక్షులైన) పరిశుద్ధుల చర్చనీయాంశమే ఉందనుకో. ఈ పరిశుద్ధులు 6:9-11లో పరిచయం చేయబడ్డారు. "నాథా, … యెందాక … ?" అని వారు బిగ్గరగా కేకలువేశారు (10 వ.). 8:3-5లో, దూత ఆ ప్రార్థనలతో ధూపద్రవ్యానికి కలుపుతాడు. అటు తరువాత *బలిపీఠము*పైనున్న నిప్పులతో దానిని నింపి, భూమిమీద పడవేయగా; పగతీర్చుకొనడం ఆరంభమౌతుంది. 14:7-20లో, *బలిపీఠము*నుండి దేవదూత వచ్చి (పగ తీర్చుకునే) కొడవలి భూమిమీద వేయడానికి ఆజ్ఞాపిస్తాడు; అప్పుడు ప్రవహింప నారంభిస్తుంది. చివరిగా, 16:5-7లో, పరిశుద్ధులను చంపినవారి శిక్షతో *బలిపీఠం*నుండి వచ్చిన స్వరం ఏకీభవిస్తుంది: "వారు దానికి పాత్రులే" (6వ వచనం చూడు).

తరువాత రెండు సంచికల్లో మనం చూడబోతున్నట్టు, 2, 3 అధ్యాయాలతో ఏడు సంఘాలకు వ్రాసిన ఉత్తరాల్లో, ప్రకటనలోని అనేక చర్చనీయాంశాలు పరిచయం చేయబడుతాం.

## వికసించిన సందేశం

ప్రకటనలోని మూడు – మడతల సందేశాన్ని మనస్సులో ఉంచుకొని, గ్రంథాన్ని అవుట్‌లైన్ చేసి, తరువాత శీఘ్రముగా పయనించుదాం.

### సరళమైన అవుట్‌లైన్

కొద్దీ – గొప్పలో రెండు సహజమైన భాగాలుగా గ్రంథం విభజింపబడుతుందని అనేకమంది వ్యాఖ్యాన కర్తలు అంగీకరిస్తారు ప్రతి భాగంలో 11 అధ్యాయాలు[5] 12వ అధ్యాయం విదితంగా విభజించు పాయింటైయుంటుంది. ఎందుకంటె (ముందుగానే అనుకున్నట్టు) ప్రభువైన యేసు జనన వర్ణనతో ఆ అధ్యాయం కథను తిరిగి ఆరంభిస్తున్నట్టు కన్పిస్తుంది.

మరోవైపు, ప్రధాన భాగాలను తిరిగి చిన్న భాగాలుగా ఎలా విభజించాలనే దానిమీద ఏకీభావాన్ని మనం కనుగొనలేం. మెటీరియల్‌లోని పలు బ్లాకులను (ముక్కలను) ఆలోచనలోనికి తీసికోవాలి: ఏడు సంఘాలకు ఉత్తరాలు (2; 3), ఏడు ముద్రలు గల గ్రంథం (4–7), ఏడు బూరలు (8–11), ఉగ్రతతో కూడిన 7 పాత్రలు (15; 16). ఈ భాగాలు అవుట్‌లైన్‌లో పెట్టే ఒక మార్గం యిక్కడ ఉంది:

I. ఏడు సంఘములు మధ్యనున్న క్రీస్తు (1–3).
II. ఏడు ముద్రలుగల గ్రంథము (4–7).
III. ఏడు బూరలను ఊదుట (8–11).
IV. సంఘపు శత్రువులను పరిచయం చేయుట (12–14).
V. ఏడు ఉగ్రత పాత్రలు (15, 16).
VI. సంఘము యొక్క అత్యధిక శత్రువుల నాశనం (17–19).
VII. ఘట సర్పము యొక్క నాశనంతో, నూతన భూమ్యాకాశములు వచ్చుట (20–22).

పలు కారణాలను బట్టి నేను ఈ అవుట్‌లైన్ను యిష్టపడుతున్నా. మొదటిది, యిది సరళంగా (సింపుల్‌గా) ఉంది. దానికి ఏడు విభజనలు ఉన్నాయి కూడా; మరియు ఏడు గ్రంథంలో కీలకమైన అంకె. మొదటి భాగంలో మూడు విభజనలు, రెండవ భాగంలో నాలుగు విభజనలు గ్రంథంలో ఉన్నాయి. ఏడు అనేది మూడు, నాలుగు గ్రూపులుగా విభజింపబడడం అనేది విశేష లక్షణమై ఉంది. ప్రతి విభజనలోను "పర్వతశిఖర సందర్శనం" పాఠకుని ప్రోత్సహిస్తుంది. ఈ అవుట్‌లైన్ను మనస్సులో ఉంచుకో! అలా నీవు ఉంచుకొంటే, మెయిన్ పాయింట్స్ క్రింద వివిధ గ్రంథ భాగాలను నీవు అమర్చవచ్చు.

### క్లుప్తమైన అవలోకనం

ప్రకటన గ్రంథం యొక్క శీఘ్రమైన ప్రయాణంలోనికి నిన్ను యిప్పుడు తోడుకొని

పోనిమ్ము. మూడు మడతల సందేశం మాటిమాటికి ఎలా చేయబడిందో ప్రత్యేకించి గుర్తించు:

I. క్రీస్తు ఏడు సంఘముల మధ్యనున్నారు (1-3). 1వ అధ్యాయంలో దీప స్తంభముల మధ్య సంచరించుచున్న క్రీస్తు దర్శనం మనకివ్వబడింది, ఏడు దీపస్తంభాలు ఏడు స్థానిక సంఘాలుగా గుర్తించబడ్డాయి. 2, 3 అధ్యాయాలు ఆ ఏడు సంఘాలకు ఉత్తరాలు. ఆ ఉత్తరాలు మనం చదువుతుండగా, మంచి చెడుగులకు మధ్య విదితమైన సంఘర్షణ కన్పిస్తుంది – చెడు జయించుచున్నట్టు కన్పిస్తుంది (2:10, 13). ఏదియెలాగున్నా, నమ్మకంగా నిలిచియున్నవారికి క్రీస్తు ప్రభువు ఆశ్చర్యకరమైన వాగ్దానాలను ప్రసాదించారు (2:7, 11, 17): దుష్టులను శిక్షించడానికిని (2:16) నమ్మకముగా ఉన్నవారికి బహుమానం యివ్వడానికిని (3:12) ఆయన తిరిగివస్తారు (3:3)!

II. ఏడు ముద్రలు గల గ్రంథం (4-7). 4, 5 అధ్యాయాలలో సింహాసన దృశ్యము మిగిలిన గ్రంథానికి వేదికను సిద్ధం చేస్తుంది. కంట్రోలు చేసేది దేవుడు, రోము కాదు! ముద్రలు విప్పబడినప్పుడు, మొదటి నాలుగు ముద్రలు (నలుగురు రౌతులు) మంచి చెడుగులకు మధ్యగల సంఘర్షణను బయలుపరచుతోంది (6:1-8). అయిదవ ముద్ర విప్పబడినప్పుడు, పగతీర్చుకోబడని హతసాక్షులు బలిపీఠము క్రిందనున్నారు (6:9-11); దుష్టత్వం జయించినట్టు కన్పించింది. అప్పుడు మహా గొప్ప విపత్తు సంభవించింది (6:12-17) – అయితే దేవుని సేవకులు ముద్రింపబడడంతో భద్రపరచబడ్డారు (7:1-8). చివరికి వారు పరలోకమందున్నట్టు చిత్రింపబడ్డారు (7:9-17). మంచి జయించింది!

III. ఏడు బూరలు శబ్దం చేసాయి (8-11). మొదటి ఆరు బూరలు భూమిని బాధించునట్టి తెగుళ్లను ప్రకటించాయి (8:2-9:21). లోకము పరిశుద్ధులను హింసించడానికి ప్రేరేపించినది ఏదో అది చెప్పబడింది. చేదైన తీయని సందేశముగల వాక్యము (10:1-11). ఈ భాగానికి గుండెకాయివంటిది యిద్దరు సాక్షులు కథ (11:1-13). అందులో (ముందుగా ప్రస్తావించబడినట్టే) సంఘర్షణను మనం చూస్తాం, ఓడింప బడినట్టున్నా, అంతిమ విజయం చూస్తాం. ఈ భాగం ఘన విజయంతో ముగించ బడుతుంది (11:14-19).

IV. సంఘము యొక్క శత్రువులు పరిచయం చేయబడ్డారు (12-14). 12వ అధ్యాయం ఎర్రని మహా ఘటసర్పమును పరిచయం చేస్తోంది, అది సాతానుగా గుర్తింపబడింది (9 వ.). సాతాను క్రీస్తును లయపరచలేకపోయినప్పుడు, వాడు దేవుని ప్రజలతో యుద్ధానికి పూనుకుంటాడు (ఇక్కడ దుష్టత్వంతో సంఘర్షణ ఉంది; 17 వ.). 13వ అధ్యాయంలో సాతాను యొక్క యిద్దరు పనివారు పరిచయం చేయబడ్డారు: సముద్ర మృగము (1-10 వచనాలు), భూ మృగము (11-18 వచనాలు).[6] మొదటి మృగము పరిశుద్ధులతో యుద్ధం చేసి వారిని జయించుతోంది (7 వ.). "జయించుట" తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "విజయం పొందుట" అని అర్థం. ఇక్కడ మంచి ఓడింపబడినట్టు కన్పిస్తుంది. మనం నిరాశపడక ముందు, వెనువెంట కలిగిన దర్శనాలలో మంచి విజయం పొంది చెడుగు శిక్షింపబడినట్టు శిఖరాగ్రానికి మనలను 14వ అధ్యాయం తీసికొనిపోతుంది!

V. ఏడు ఉగ్రత పాత్రలు (15; 16). ఆత్మ సంబంధమైన మన శత్రువులను

పరిచయం చేసి, ప్రకటన ఏడు ఉగ్రత పాత్రలతో “ఏడు” అనే పల్లవికి తిరిగి వచ్చింది. ఈ (దృశ్యము) పరిచ్ఛేదము సందేశంలోని మూడవ భాగానికి నేరుగా వెళ్లుతుంది: నీతిమంతుల యొక్క చివరి విజయం (15:2–4) దుష్టుల యొక్క శిక్ష (15:1, 5–8; 16:1–21). “సమాప్తమైనది” అని గొప్ప స్వరం ప్రకటించింది (16:17).

VI. సంఘంయొక్క శత్రువులు అనేకులు నశించిపోవడం (17–19). నాల్గవ శత్రువు: మహా బబులోను పరిచయం చేయబడింది (17:5).[7] మరియు ఈ వేశ్య “పరిశుద్ధుల రక్తముచేతను, యేసు యొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లియుంది” (17:6; 18:24 కూడ చూడు). సంఘర్షణ జరిగింది, మంచి ఓడింపబడినట్టు కన్పించింది – కాని సాతాను ముగ్గురు జతపనివారు వెంటవెంటనే పతనమయ్యారు – ఏ విధంగా పరిచయం చేయబడ్డారో దానికి వ్యతిరేకమైన క్రమంలో కూలిపోయారు. మొదట, మహా బబులోను నాశనం చిత్రింపబడింది (18:1–19:4). న్యాయాధిపతిగాను న్యాయనిరూపణ చేయువాడుగాను ప్రభువైన యేసు వచ్చినప్పుడు, ఆ రెండు మృగాలు (మృగమును, అబద్ధ ప్రవక్తయు) “గంధకములతో మండు అగ్ని గుండంలో ప్రాణముతోనే వేయబడిరి” (19:20).

VII. ఘట సర్పము యొక్క నాశనం, దాని వెంట క్రొత్త ఆకాశము క్రొత్త భూమి వస్తుంది (20–22). 20వ అధ్యాయం యొక్క ఉద్దేశం వెయ్యేండ్ల పరిపాలనను గూర్చి చెప్పడం కాదు, మహా ఘట సర్పము త్రోసివేయబడడాన్ని చిత్రించడమే. సంఘర్షణను గూర్చియు, ఓడిపోయినట్టు కన్పించడం గూర్చియు మనం చదువుతాం: “యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను” యోహాను చూచాడు (4 వ.). ఏదియెలాగున్నా ఆ దృశ్యంలో విజయం చేర్చబడింది: “వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు” (10 వ.). అప్పుడు ప్రకటన గ్రంథం తీర్పు చిత్రంతో ముగించబడుతుంది (20:11–15) మరియు పరలోకము యొక్క మహిమోన్నతమైన దర్శనం యివ్వబడుతుంది (21:1–22:15). *మంచికి సంబంధించిన శక్తులు జయించాయి!*

## ముగింపు

మన పూర్వ చరిత్ర పఠనం దీనితో ముగించబడుతుంది. ప్రకటన గ్రంథాన్ని గూర్చి యిప్పుడు నీవేమనుకుంటావ్? నీవు ఆలోచిస్తున్నావని తలంచుతున్నా; “దాన్ని అర్థం చేసికొనడం కష్టమే గాని అసాధ్యం కాదు.” “కష్టము,” “అసాధ్యము” అనేదాని మధ్య ఎంతో వ్యత్యాసముంది. “నేను ఎందుకు ప్రయత్నమైనా చేయాలి?” “నేను నిజంగా కోరుకుంటే చేయగలను!”

ప్రకటన గ్రంథం చదవాలనియు, దాని సత్యాలచే దీవించబడాలనియు నీవు కోరుకుంటావని నా నిరీక్షణ. Johnny Ramsey ప్రకటనకు క్లుప్తమైన సంగ్రహం యివ్వడానికి సవాలు చేయబడ్డాడు. తరుచుగా అతడు ఆ గ్రంథాన్ని చదువుతూ పఠిస్తూ ఉంటాడు, అతడు దాన్ని ఉపదేశించాడు, దానిమీద వ్రాశాడు. అతడు మరోసారి ప్రకటనను

సంధించాడు. తరువాత అతడు యిలా రిపోర్టు యిచ్చాడు. “ఈ పఠనంలో నేను నేర్చుకున్న బహు భక్తిపూర్వకమైన పాఠం ఏమంటే, మానవ పరిస్థితుల్లో దేవుడు యింకను ఏలుబడి చేస్తాడు, నాగతి ఆయన చేతిలో ఉంది.”[8]

అనేక గొప్ప పాఠాలు ప్రకటనలోనుండి మనకొరకు వేచియున్నాయి. లేఖన భాగాన్ని చదవాలని నేను ఎదురు చూస్తున్నాను. నీవు కూడ అలాగే ఉన్నావని నిరీక్షిస్తున్నా!

---

సూచనలు

[1]“మంచి ఓడిపోయినట్టు కన్పించడం,” “చెడ్డ జయించినట్టు కన్పించడమని” కూడ చెప్పవచ్చు. [2]R. C. H. Lenski, *The Interpretation of St. John's Revelation* (Minneapolis, Minn.: Augsburg Publishing House, 1963), 24.[3]Frank Pack, *Revelation*, Part 1, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 17. [4]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 25. [5](సంఘమునకు వ్యతిరేకంగా లోకం) మంచి చెడ్డల మధ్య పైపై యుద్ధంతో మొదటి భాగం కేంద్రీకృతమైనట్టు కొందరు సలహా యిచ్చారు. రెండవ భాగం (క్రీస్తుకు వ్యతిరేకంగా సాతాను) ఉపరితలానికి క్రింద యుద్ధం కేంద్రీకరించబడింది. [6]సముద్ర మృగాన్ని తరువాత “మృగము” అని పిలువబడింది (14:9), భూ మృగం అబద్ధ ప్రవక్తయని గుర్తింపబడింది (16:13). ప్రస్తుతానికి, క్రైస్తవ్యాన్ని వ్యతిరేకించే శక్తులని వాటిని ఆలోచిస్తాం. [7]ఆ పట్టణం రోము అనడానికి సమస్య లేనట్టుంది (17:9, 15, 18). [8]Johnny Ramsey, “The Book of Revelation - A Summary,” *Studies in the Revelation: The Third Annual Denton Lectures* (1984): 37.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటన గ్రంథం యొక్క చర్చనీయాంశమేమి?
2. గ్రంథము యొక్క మూడు మడతల సందేశమేమి?
3. పాఠం ప్రకారం, ప్రకటనలో ఎన్నిసార్లు ఈ మూడు మడతల సందేశమియ్యబడింది?
4. నీవు జీవించే దేశంలో కూడ ఈ వర్తమానం అవసరమని నీవు తలంచుతావా? ఎందుకు?
5. ఈ పాఠంలో యివ్వబడిన అవుట్‌లైన్ను డూప్లికేట్ చేయ ప్రయత్నించు.
6. ప్రకటనను గూర్చి యింతవరకు నీవు నేర్చుకున్నట్టు తలంచే అతి ప్రాముఖ్యమైన వాస్తవమేమి?
7. వ్యక్తిగతంగా సహాయపడడానికి నీవు నేర్చుకున్నదేమి?
8. రాబోయే లేఖనపు పఠనతో నీవు ఏమి నేర్చుకో నిరీక్షిస్తున్నావు?



**ఇద్దరు సాక్షులు (11:3)**

(పేజీ 68 చూడు )




**“వారి శవములు వీధిలో పడియుండును” (11:8)**

(పేజీ 68 చూడు)



**“మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి ...” (11:12)**

(పేజీ 69 చూడు)